International Journal of Academic Research
P-ISSN: 2348-7666: Impact Factor: 6.023
Homepage: https://www.ijar.org.in/
Volume-12, Issue-3, July-Sep-2025
This work is licensed under a Creative Commons Attribution 4.0 International License [CC BY 4.0]

**Research Article**

# స్వాతంత్ర్యానంతర తెలుగు నవల-గ్రామీణ జీవనం

డాక్టర్ లంకిపల్లె జ్యోతీశ్వరనాయుడు
తెలుగు అధ్యాపకులు,
విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
వెంకటగిరి, తిరుపతి జిల్లా,
చరవాణి: **9290881346**

సాహిత్య ప్రక్రియలన్నిటిలో సమర్థవంతంగా సమాజాన్ని చిత్రించగల ప్రక్రియ నవల. ఇలాంటిదే కథానిక. సమాజంలోని భిన్నాంశాలను వివిధ పాత్రల ద్వారా నవల చిత్రిస్తే సమాజంలోని లేదా మానవ జీవితంలోని ఒక సంఘటనను అర్థవంతంగా ప్రయోజనకరంగా చిత్రించేది కథానిక. మానవ జీవితం చుట్టూ పడుగు పేకలా అల్లుకుపోయిన వివిధ సమస్యలను విశ్లేషించి చూపడం దీనికి ప్రధాన కారణం. ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ సంస్కృతి ఎంత బాగా ప్రచారం అవుతున్నా, గ్రామీణ సంస్కృతి చెక్కు చెదరకుండా నిలిచే వుంది. పాశ్చాత్య సంస్కృతికి దీన్నిన రూపుమాపే శక్తిలేదు. గ్రామీణ సంస్కృతి ప్రజల జీవితాలతో బాగా పెనవేసుకు పోయింది. పట్టణ నాగరికత పల్లెలకు వ్యాపిస్తున్న కాలమిది. పల్లె ప్రజలు పట్టణ నాగరికత వైపు ఆకర్షితులవుతున్న కాలమిది. కాబట్టి మానవ జీవితంలోని స్వచ్ఛత, స్వాభావికత అదృశ్యమయ్యే అవకాశం వుంది. అందువల్ల సహజత్వాన్ని నిలుపుకోవాలంటే గ్రామీణ విషయాలను తెలుసుకోవాలి.

వైదిక మత పునరుద్ధరణ కోసం ఆదికవి నన్నయ వ్యాస భారతాన్ని ఎలా అనువాదం చేశాడో, ఆధునిక యుగంలో బ్రహ్మసమాజ స్ఫూర్తితో సంఘ సంస్కరణ నేపథ్యంగా కందుకూరి 'రాజశేఖర చరిత్ర'ను  సాహిత్యానికి, సంఘానికి పరిచయం చేశాడు. నాటి నుండి నేటి వరకు ఎన్నో నవలలు వచ్చాయి. అవి మన సంఘానికి, సంస్కృతికి, చారిత్రక సత్యాలకు, ఉద్యమాలకు సంబంధించిన ఎన్నో విషయాల్ని నవల తనలో నిక్షిప్తం చేసుకుంది. నవల ఒక విధంగా నీతిని, ఉపదేశాన్ని, సభ్యతను, సంస్కారాన్ని అందించినట్లే, సముద్రం ఎలా అయితే అన్నింటిని తనలో నిక్షిప్తం చేసుకుంటుందో తెలుగు సాహిత్యంలోని అన్ని ప్రక్రియల్ని తనలో నిక్షిప్తం చేసుకోగలిగిన సామర్థ్యం, చేవ వున్న ఏకైక ప్రక్రియ నవల. అందుకే నవలను చాలా మంది విమర్శకులు 'ఆధునిక మహాభారతము' అని 'వలేతిహాసు'మని 'మహా ఇతి హాసమని' పేర్కొన్నారు.

నవల పుట్టినప్పటి నుండి వికాస దశలో పయనిస్తూ ఆంధ్ర దేశంలోని అన్ని ప్రాంతాల గ్రామీణ జీవితాన్ని చిత్రిస్తూనే వున్నాయి. గ్రామీణ సమస్యలు అధికమవుతున్న కొద్ది రచయితల సంఖ్య పెరగడం, రచనల సంఖ్య పెరగడం కనిపిస్తున్నాయి. పల్లె ప్రాంతాల జీవన విధానాలు అతి సహజంగా కొనసాగాలని, పల్లెలను గురించి అందరూ తెలుసుకోవాలని ఈ రచయితలు భావించడం ఇందుకు కారణం. సమాజంలోని అన్ని రంగాలతోపాటు గ్రామీణరంగం చిత్రింపవడుతూనే వుంది. గ్రామాలలో ప్రధానంగా కనిపించే వ్యవసాయం దీనికి అనుబంధంగా ఎన్నో విషయాలున్నాయి.

గ్రామీణ జీవితాన్ని చిత్రించే రచయితలకు రెండు దృక్పధాలు వున్నట్లు కన్పిస్తుంది. **1)** గ్రామీణ సమస్యలను చిత్రించడం ద్వారా గ్రామీణ వాతావరణాన్ని, సంస్కృతిని చూపడం. **2)** గ్రామ జీవితం రమణీయంగా, ఆదర్శంగా తీసుకువచ్చి పాఠకులకు అందించడం.

స్వాతంత్ర్యానంతరం వెలువడిన నవలలు సమాజంలో వస్తున్న మార్పులను భిన్నకోణాలలో చిత్రించి చూపాయి. ఆంగ్లేయుల పరిపాలనా పద్ధతులు గ్రామీణ జీవితాన్ని దెబ్బతీయడమే కాకుండా వ్యవసాయానికి సంబంధించిన సమస్యలెన్నో ఉత్పన్నమయ్యాయి. ఆంగ్ల ప్రభుత్వానికి వత్తాసు పలికిన వాళ్ళు అధిక భూస్వాములైనారు. సమాజంలో భూస్వాములకు, భూములు లేని వ్యవసాయ కూలీలకు మధ్య అంతరం బాగా పెరిగిపోయింది. ఈ వ్యవస్థలో మధ్య తరగతి ప్రజలు అట్టడుగు వర్గాల వారు ఎన్నో కష్టాలపాలైనారు. దీనివల్ల మానవత్వపు విలువలు నశించి, జీవితాలను ధన ప్రవాణంతో కొలవడం ప్రారంభమైంది. ఈ మార్పు సమాజంలోని అంశాలకు విస్తరించి సామాన్యుల బ్రతుకును దుర్భరం చేసింది. పై అంశాలను దృష్టిలో వుంచుకొని రచయితలు సమకాలీన సామాజిక చిత్రణకే అవకాశం ఇచ్చి తద్వారా ధనిక నిర్ధనికుల మధ్యగల తారతమ్యాన్ని రూపుమాపి సంఘంలో మానవత్వపు విలువలను ప్రతిష్ఠించాలని ప్రయత్నం చేశారు. నవలా రచనకు శ్రీకారం చుట్టి వచన ప్రబంధముగా ఎలా అయితే 'రాజశేఖర చరిత్ర'ను చెప్పుకుంటామో, గ్రామీణ వాతావరణానికి ఆది గ్రంథంగా ఉన్నవ 'మాలపల్లి'ని చెప్పుకోవచ్చు. వస్తు చిత్రణ దృష్టిలో వుంచుకొని పరిశీలిస్తే స్వాతంత్ర్యానంతర కాలాన్ని రెండు దశలుగా పరిశీలించవచ్చు.

మొదటి దశ**(1947-1975).**

ఈ కాలంలో వారసత్వంగా సంక్రమించిన సంప్రదాయ విలువలకు, పాశ్చాత్య సంస్కృతి సంఘం మీద చూపే ప్రభావానికి మధ్య ఏర్పడిన సంఘర్షణ కనిపిస్తుంది. పాశ్యాత్య సంస్కృతికి బలైపోతున్న తెలుగు సంస్కృతిని సంప్రదాయ పునరుద్ధరణకు రచయితలు ప్రయత్నం చేశారు. నిజాం పల్లె ప్రజల్ని ఎలా బానిసలుగా చేసి పరిపాలించాడో చూడవచ్చు. దీన్ని దృష్టిలో వుంచుకొని భూమికోసం, భుక్తికోసం, విముక్తి కోసం పల్లె ప్రజల పోరాటాలను రచయితలు ఎంతో ఆర్ద్రంగా చిత్రించారు. ఇది నవలా సాహిత్యంలో ఓ విప్లవాత్మక మార్పు. ఒకే రచయిత మూడు ప్రాంతాలలో

వున్న గ్రామీణుల జీవితాన్ని చిత్రించడం గమనించవచ్చు. రైతుల్ని, రైతు కూలీలను దళారులు ఎల ా పీల్చి పిప్పి చేశారో చూడవచ్చు. స్వాతంత్ర్యానంతరం గ్రామీణ వాతావరణంలో వచ్చిన మార్పులి ్న చిత్రించారు. పల్లె ప్రజల్లో పేద ధనికుల తారతమ్యాన్ని విశ్లేషించారు. మట్టిపై మమకారాన్ని పెంచ ుకున్న తండ్రుల బాధల్ని చూపించారు. వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులకి తట్టుకోలేక ఆతా ్మభిమానం గల పేదరైతు పొలాన్ని పోగొట్టుకొని కష్టాలు పడిన విధానాన్ని చూపారు. చిన్న రైతులపై భూస్వాముల దౌర్జన్య పద్దతిని వివరించారు.

ఉదా :- విశ్వనాథ 'వేయిపడగలు', బలివాడ 'దగాపడిన తమ్ముడు' వట్టికోరు ఆళ్వారుస్వామి 'ప్రజ ల మనిషి' బొల్లిముంత శివరామకృష్ణ మృత్యుంజయులు, మహీధర 'ఓనమాలు', 'కొల్లాయిగట్టితేనే మి' రథచక్రాలు, వాసిరెడ్డి 'మట్టిమనిషి', జి.వి. కృష్ణారావు 'కీలుబొమ్మలు', బీనాదేవి 'పుణ్యభూమి క ళ్ళుతెరువు' రావిశాస్త్రి 'రాజు మనిషి' రంగాచార్య 'జనపథం' 'చిల్లరదేవుళ్ళు', 'మోదుగుపూలు', మం తా వెంకట రమణారావు 'కొలువు' పోరంకి దక్షిణామూర్తి 'రంగవళ్ళి' ముత్యాల పందిరి, 'వెలుగు వె న్నెల-గోదారి' కుటుంబరావు 'చదువు' శారద మంచీ చెడు, అపస్వరాలు, పై నవలల్లో ఎక్కువగా –ి ోస్తా ఆంధ్రా ప్రాంతానికి తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన నవలలే కనిపిస్తున్నాయి. రాయలసీ మ స్థితిగతుల్ని వివరిస్తూ వచ్చిన నవలలు లేవని చెప్పవచ్చు.

రెండవదశ **(1975-2000)**

ఈ పాతిక సంవత్సరాల కాలంలో మానవ జీవితాలలో గణనీయమైన మార్పులు మానవ జీవితాలలోనే కాకుండా జీవితాలను ప్రభావితం చేసే పరిసరాల్లో గూడా కనిపించాయి. గ్రామాల్లో ప ట్టణ నాగరికత ప్రబలడం, గ్రామ ప్రజలలో గూడా ఆధునికత ప్రస్ఫుటంగా కనిపించిన కాలం ఇది. వ్యక్తికి వ్యక్తికి మధ్య ఎడం పెరిగింది. రాజకీయకక్షలు గ్రామాలకు వ్యాపించి గ్రామ ప్రజలను భిన్న వర్గాలుగా విడదీశాయి. జనాభా పెరగడం వల్ల గ్రామాల్లో వసతులు కరవై పట్టణానికి వలసపోవడం , సన్నకారు రైతులు బ్రతుకు తెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస పోవడం, పల్లె ప్రాంతాలలో చదువుకున్న యువతకు ఉపాధి దొరకక నిరాశ మిగలడం, దళితుల జీవన స్థితి గతులు, కూలి చే సుకొని బ్రతికే పల్లె ప్రజల జీవనం, బుట్టలు అల్లుకు బ్రతికే వాళ్ళ జీవితాలు మొదలగు విషయాల చిత్రణ జరిగింది. వర్షాలు లేక కరువు తాండవించడం వల్ల పల్లె ప్రజల స్థితి గతుల్ని చాలా నవలల ు చిత్రించాయి. మానవ జీవితాల్ని ఎక్కువగా చిత్రించడం వల్ల నవల గొప్ప ప్రయోజనాన్ని పొందిం ది. పూర్వ కాలంలో వచ్చిన ఇతిహాసాల్లాగా ఆధునిక కాలంలో వచ్చిన నవల కూడా మానవ జీవితం లోని వివిధ దృక్కోణాలతో చిత్రిస్తూ ముందుకు వెళుతుంది. అందువల్ల చాలా మంది విమర్శకుల ు నవలను వచన రూపమైన ఆధునిక ఇతిహాసమని, మహా ఇతిహాసమని, మానవ ఇతిహాసమని పేం ొ్కనడం ఎంతో సమంజసముగా వుంది. ఉదా॥ కు కొన్ని నవలన్ని ఉదా॥నగా చెప్పుకుందాం. వసం

తరావు దేశ్‌పాండే 'అడవి పూరు' కేశవరెడ్డి 'స్మశానం దున్నేరు' 'మూగవాని పిల్లనగ్రోవి', 'చివరి గుడిసె' ఓల్గా 'ఆకాశంలో సగం' కేతు. 'వేర్లు' నామిని 'మునికన్నడి సేద్యం' కాలువ మల్లయ్య 'భూమి పుత్రుడు' బతుకు పుస్తకం' 'సాంబయ్య చదువు' స్వామి 'గద్దలాడ తండాయి', మీ రాజ్యం మీ రేలండి', దేవపుత్ర 'అద్దంలో చందమామ' 'పంచమం'. మీనన్ 'బాకీబతుకులు', అరుణ 'ఎల్లి' పతంజలి 'గోపాత్రుడు', ఆనందమోహన్ 'వసంతగీతం' మహేంద్ర 'స్వర్ణసీమకు స్వాగతం' పైడి చంద్రలత 'రేగడి విత్తులు' సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి 'కాడి' జొన్నవిత్తుల 'వలసదేవర' రాసాని 'మట్టిబతుకులు' 'చీకటిరాజ్యం' అప్పలనాయుడు 'పునరావాసం' 'ఉత్కలం' బి.యస్. రాములు 'బతుకు పోరు' అల్లం రాజయ్య, సాహూ 'కొమరంభీం' శాంతి నారాయణ 'పెన్నేటి మలుపులు' జి. కళ్యాణరావు 'అంటరాని వసంతం' నవీన్ 'బాంధవ్యాలు', 'రక్తకాసారం' పులుగు శ్రీనివాస్ 'అన్నలు', 'అడవితల్లి' చలం 'రేవు' మొదలగు నవలల్లో మనం గ్రామీణ జీవితంలోని సమస్త విషయాల్ని దర్శించవచ్చు.

నవలా సాహిత్యంలో గ్రామీణ జీవన విధానాన్ని పరిశీలించడం వల్ల ఇటు సాహిత్యానికి అటు సమాజానికి సమన్వయ రూపం అయిన ఒక సమగ్ర ప్రయోజనాన్ని రెండుగా ఆశించవచ్చు. 1. నవల నిర్వహిస్తున్న సామాజిక బాధ్యతను విశ్లేషించటం, సాహిత్య ప్రయోజనాలను సమీక్షించడం 2. నవలలో చిత్రించిన వస్తువును విశ్లేషించడం ద్వారా గ్రామీణ నాగరికత, జీవన విధానాలలో వస్తున్న మార్పుల దోరణుల్ని సూచిస్తూ, మంచి చెడ్డలను అంచనా వేయడం.

నవల మానవ జీవితంలోని సమస్త విషయాను కూలంకషంగా వివరిస్తూ ముందుకు వెళ్ళుతుంది. అందుకే ప్రపంచ సాహిత్యంలోనూ, భారతీయ సాహిత్యంలోనూ, తెలుగు నవలా సాహిత్యంలోనూ ఈ నవలా ప్రక్రియ మొదటి స్థానంలో వుందనడంలో సందేహం లేదు.

ఆధార గ్రంథములు :-


1. ఆంధ్ర నవల పరిణామము - బి.వి.కుటుంబరావు
2. తెలుగు నవలా వికాసం - మొదలి నాగభూషణ శర్మ
3. తెలుగు నవలాను శీలనం - ముదిగంటి సుజాతారెడ్డి


**Citation:** Lankipalle Jyoteeswaranaidu 2025. "Swaathantryaanantara Telugu Navala- Graameena Jeevanam". International Journal of Academic Research, 12(3): 66-69.
**Copyright:** ©2025 Lankipalle Jyoteeswaranaidu. This is an open-access article distributed under the terms of the Creative Commons Attribution License (https://creativecommons.org/licenses/by/4.0/), which permits unrestricted use, distribution, and reproduction in any medium, provided the original author and source are credited.